# ఔషధాల తయారీలో నాణ్యత ముఖ్యం

**బయోకాన్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ రామప్రసాద్**

చేబ్రోలు : ఔషధాల తయారీలో పరిశ్రమలు తీసుకునే జాగ్రత్తలు, నాణ్యత ఎంతో ముఖ్యమని బయోకాన్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ పి.రామప్రసాద్ అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో సోమవారం జీఎంపీ (గుడ్ మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్) బయో విశ్లేషణపై వర్క్ షాపు నిర్వహించారు. కార్యక్రమంలో రామ ప్రసాద్ మాట్లాడుతూ బయో రంగంలో నియంత్రణ సమస్యలు అధిగమించేందుకు ప్రస్తుతం కనుగొనాల్సిన పరిష్కార మార్గాల గురించి వివరించారు. నియంత్రణ సంస్థలు ఔషధాల తయారీ మాత్రమే కాకుండా ఎప్పటికప్పుడు విశ్లేషణాత్మకంగా పేపర్లలో రికార్డు చేస్తూ ఉండాలని సూచించారు. బయోకాన్ సంస్థ ఏజీఎం ఎస్.సురేష్ బాబు మాట్లాడుతూ జీవ క్రియలు, శరీర ద్రవాల గురించి వివరించారు. ఆయా అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ ఔషధాల తయారీలో పాటించాల్సిన ఎల్‌సీ ఎంఎస్ - ఎంఎస్ పద్ధతుల గురించి వివరించారు. ఐజాన్డ్ డ్రగ్ రీసెర్చ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరక్టర్ పి.లీలామోహన్ కుమార్ మాట్లాడుతూ పరిశ్రమల్లోని నిపుణలతో విద్యార్థులు సంబంధాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. కొత్త అంశాలు తెలుసుకోవడానికి విద్యార్థులకు ఇదో ఉత్తమ అవకాశం అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.




**బయోకాన్ సంస్థ వైస్ చైర్మన్ అభినందిస్తున్న ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసబాబు**

సాక్షి : 12-07-16

12/7/2016

Principal
Vignan Pharmacy College
VADLAMUDI GUNTUR (Dt)-522 213